మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పేదరిక నిర్మూలన ధ్యేయంగా ఇందిరాగాంధి కృషి..

కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌బ్యూరో,అక్టోబరు 31 ప్రభాతవార్త:దేశంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధి ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరాగాంధి వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ కార్యాలయంలో ఇందిరాగాంధి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యెన్నం మాట్లాడుతూ ఇందిరాగాంధి ప్రధానిగా తన హయాంలో రాజభరణాలు రద్దు, బ్యాంకులను జాతీయం చేశారని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు ఏర్పడినా ఆమె అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పోరాడినట్లు తెలిపారు. తన హయాంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించినట్లు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, సీనియర్ నేత చంద్రకుమార్‌గౌడ్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, నాయకులు లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్ అలీ, లింగంనాయక్, శ్రీనివాస్‌గౌడ్, ఫయాజ్, గులాంజహీర్, బాలస్వామి, రాములు యాదవ్, పీర్ సాదిక్, చంద్రశేఖర్, నాగరాజు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధి, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఉత్తవే..!

కర్ణాటక రైతులు రోడ్లపైకొచ్చి ధర్నాలు చేస్తున్నారు
ఎర్రశేఖర్ చేరికతో మాకు బలం పెరిగింది
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఎర్రశేఖర్‌కు స్వాగతం పలుకుతున్న లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్‌బ్యూరో,అక్టోబరు 31 ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కర్ణాటకలో ఇచ్చిన 6గ్యారంటీలే అమలుకు నోచుకోవడం లేదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షుడు ఎర్రశేఖర్ పార్టీలో చేరిన తర్వాత జడ్చర్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో రైతులకు కరెంటు సరిపోక రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ హామీలను నమ్మొద్దని పేర్కొన్నారు. సౌభాగ్యలక్ష్మి పేరుతో ప్రతి గృహానికి రూ.3వేలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విడతల వారిగా పెన్షన్ కూడా రూ.5వేలకు పెంచే దిశగా ప్రణాళికలు రూపొందించామ న్నారు. అనంతరం ఎర్రశేఖర్ మాట్లాడుతూ లక్ష్మారెడ్డి కృషికి 100 శాతం కృషి చేస్తామని జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి తనవంతుగా పాటుపడతానని పేర్కొన్నారు.

బిఆర్ఎస్ ఖాతాలోకి కుర్వగడ్డపల్లి..

మా ఓట్లన్నీ బిఆర్ఎస్‌కే ... మిగతా పార్టీలు ప్రచారం చేయొద్దంటూ తీర్మాణం

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 31 ప్రభాతవార్త : మా ఊరిలో ఇతర పార్టీల వాళ్లు ప్రచారం చేసినా ప్రయోజనం లేదు. మా ఓట్లన్ని బిఆర్ఎస్ పార్టీకే, మా మద్దతు జడ్చర్ల నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికే అంటూ కుర్వగడ్డపల్లి గ్రామస్తులు తీర్మాణం చేశారు. కురువగడ్డ గ్రామస్తులంతా అభివృద్ధికి పట్టం కట్టేందుకు నడుం బిగించారు. గత 9 ఏళ్లలో తమ గ్రామంతో పాటు మండలం, నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనించిందని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అర్హులకు మంచిగా అందుతున్నాయన్నారు. అందుకే తామంతా బిఆర్ఎస్ పార్టీకే మరోసారి మద్దతు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇతర పార్టీల వారు తమ గ్రామంలో ప్రచారం చేసిన దండగే అని మంచి చేస్తున్న ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల నియోకవర్గంలో లక్ష మెజార్టీ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. టిఆర్ఎస్ పథకాలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న కుర్వగడ్డపల్లి గ్రామస్తులు

తెలంగాణ కెసిఆర్ కుటుంబం పాలైంది..

మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు..
కాళేశ్వరంలో లక్షకోట్ల అవినీతి.. బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
జడ్చర్ల మీడియా సమావేశంలో టిపిసిసి స్టార్ క్యాంపైనర్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 31 ప్రభాతవార్త : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ దొరల పాలైందని,కేవలం ఎనిమిది కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి తప్ప పేదలకు సంక్షేమం అభివృద్ధి చేరలేదని టిపిసిసి స్టార్ క్యాంపెనర్ భువనగిరి ఎంపి కోమట ్రెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షకోట్ల అవినీతి జరిగింది, కమిషన్ల కోసం కక్కుర్తిపడి ప్రాజెక్టును నాణ్యత లేకుండా కట్టడంతో నేడు మేడిగడ్డ బ్యారేజ్ కిందకి వంగిందని చెప్పారు. కెసిఆర్ మోసపూరిత హామీలు తప్ప డబుల్ బెడ్ రూమ్‌లో ఎక్కడ కట్టలేదని, కొన్నిచోట కట్టిన ఇండ్లు పేదలకు కేటాయించలేదని పేర్కొన్నారు. ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారని దళితబంధు, బిసిబంధు, గృహలక్ష్మి అంటూ కొత్త కొత్త పథకాలు తీసుకొచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. 60 ఎకరాలు ఉన్న కెసిఆర్ ఫామ్ హౌస్ నేడు 600 ఎకరాలు అయిందని, ఆయన కుటుంబ సభ్యులు తప్ప ఎవరూ బాగుపడలేదని అన్నారు. తెలంగా ణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని నేడు సుమారు 5 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కెసిఆర్‌కు భయం పుట్టి రోజుకు మూడు సభలు నిర్వహి స్తున్నారని, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేది లేదని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఇచ్చినట్లే రూపాయలు 17 లక్షల నష్టపరిహారం జడ్చర్లలోని ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితులకు కూడా అం దజేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ బిడ్డలు కూడా తెలంగాణలో ఉన్నారు కదా వీరిపై ఎం దుకు వివక్ష అని ప్రశ్నించారు. ఆంధ్రాలో నష్టపోతామని తెలిసినా కూడా తెలంగాణలో విద్యార్థులు, అమాయకుల ఆత్మబలిదానాలు చూసి చలించి తెలంగాణను సోనియాగాంది ప్రకటించినది గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో నుంచి కూడా చెప్పింది చెప్పినట్లే చేసిందని, దేశానికి తెలంగాణకు స్వాతంత్రం ఇచ్చిన పార్టీ అని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లక్ష రూపాయలు ఇచ్చామని ఒక్కో గ్రామానికి సుమారు 500 లైన్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. టీఎస్పీఎస్సీ ద్వారా ఒక్క నోటిఫికేషన్ కూడా సక్రమంగా నిర్వహించడానికి చేతకాని ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏం పాలిస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గురించి కెటిఆర్ మాట్లాడు తున్నాడని సోనియాగాంధి తెలంగాణ ఇవ్వకుంటే కెటిఆర్ అమెరికాలో ఏం పని చేసేవాడో గుర్తు చేసుకోవాలన్నారు. దేశం కోసం, ఇందిరాగాంధి రాజీవ్‌గాంధి ప్రాణాలర్పించిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ అని హితవు పలికారు. జడ్చర్ల నియోజకవర్గం నుంచి అనిరుధ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే అని, 100 సీట్లను పార్టీ తప్పక గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

దొరల పాలనను అంతం చేద్దాం..!

- కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్ల అవినీతి
- బిఆర్ఎస్, బిజేపీ, ఎంఐఎం ఒక్కటే..
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవినీతి మొత్తం కక్కిస్తాం..
- ప్రజలు కాంగ్రెస్ వెంటే ఉన్నారు..
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం..
- పాలమూరు ప్రజాభేరి సభలో ఏఐసీసీ యువనేత రాహుల్ గాంధీ

సభలో మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ

సభలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో/నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రభాతవార్త: ఎంతో మంది బలిదానాలు, ఆత్మహత్యలతో ఏర్పడ్డ తెలంగాణ నేడు దొరల పాలైందని,ఎంతో ఆశలతో ఏర్పడ్డ తెలంగాణ నేడు కేసీఆర్ కుటుంబ పాలైందని ఏఐసీసీ యువనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసినా పాలమూరు ప్రజాభేరీ సభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ప్రతి కుటుంబంపై 31వేల రూపాయల అప్పు ఉన్నదన్నారు. నాగార్జున, శ్రీశైలం, సింగూరు లాంటి ప్రాజెక్టులు నిర్మించింది కాంగ్రెస్ పార్టీ అని ఒక్క చోట అయినా పగులు కూడా రాలేదన్నారు. కానీ నేడు లక్షల కోట్లు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు భూమిలోకి కుంగిపోతున్నదన్నారు. ధరణి పేరుతో భూములను దోచేస్తున్నారని, 20లక్షల మంది రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ధరణి వల్ల కేవలం కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు మాత్రమే న్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఖజానాకు డబ్బులు మాత్రం రావడం లేదన్నారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని, రాష్ట్ర ప్రజల ధనం కల్వకుంట్ల కుటుంబానికే పోతున్నదన్నారు. రెవెన్యూ, భూములు, ఇసుక, లిక్కర్, శాఖలను తమ వద్దే పెట్టుకుని మొత్తం దోచేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ వస్తే మార్పు వస్తుందని ఆశించిన ప్రజలు నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజా తెలంగాణ కలగన్నరు కానీ దొరల పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. తెలంగాణ కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయింది దొరల పాలన కోసం కాదని, దొరల పాలన కోసం కాదని చెప్పారు. తెలంగాణ ప్రజల కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేస్తుందన్నారు. మహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500 అందజేస్తామన్నారు. మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా తెలంగాణ ఆడబిడ్డలు బస్సుల్లో ప్రయాణం సాగించవచ్చన్నారు. ఎందుకంటే మహిళలే రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్నారన్నారు. రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని అందుకే రైతు భరోసా పేరుతో రూ.15వేలు ప్రతి ఎకరాకు అందజేస్తామని, కౌలు రైతులకు సైతం రూ.12వేలు అందజేస్తామన్నారు. ఇల్లు లేని పేదలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల కరెంట్ అందజేస్తామన్నారు. యువవికాసం పథకం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజుల నిమిత్తం అందజేస్తామన్నారు. రాజీవ్ ఆర్యోగ శ్రీ పథకం కింద రూ.10లక్షలు అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ యుద్ధం నడుస్తుందన్నారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తున్నాయన్నారు. లోక్ సభలో ఏ బిల్లు వచ్చినా సంపూర్ణ మద్దతుమకేసీఆర్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైతు వ్యతిరేఖ చట్టాలు, జీఎస్టీ లాంటి అన్ని చట్టాలకు బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నాయకులు మీద ఈడీ, విజిలెన్స్, సీబీఐ విచారణ కింద కేసులు నమోదు చేశారని, కానీ తెలంగాణలో మాత్రం సీఎం మీద ఎలాంటి కేసులు విచారణ లేదన్నారు.

ఈ రెండు పార్టీలు కలిసి కుట్రపూరితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా పని చేస్తున్నాయన్నారు. ఇంకో వైపు ఎంఐఎం కూడా మరోవైపు పని చేస్తుందన్నారు. రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ లో ఎంఐఎం బీజేపీకి లాభం చేకూర్చేలా అభ్యర్థులను పెట్టి రాజకీయం చేస్తుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎంఐఎం, బీజేపీకి ఓటేసినా రెండు ఒక్కటేనన్నారు. రెండింటికీ వేసినా బీఆర్ఎస్‌కు వేసినట్లే అని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్‌తో పోట్లాడుతున్నాం.. మిగతారాష్ట్రాల్లో బీజేపీతో కొట్లాడుతున్నాం. ఇక్కడ బీఆర్ఎస్‌ను రానీయ్యం,,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రానీయ్యమని స్పష్టం చేశారు. ఢిల్లీలో 2024లో బీజేపీ రాకుండా ఆపే సామర్థ్యం ఉందన్నారు. తెలంగాణలో ప్రజలకు స్పష్టమైన నిర్ణయంతో ఉన్నారన్నారు. తెలంగాణలో డబ్బులు, అధికారం,మీడియా అన్ని బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఉన్నాయి కానీ ప్రజలు మాత్రం కాంగ్రెస్ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. కార్యకర్తలు ఒక్కటే చెబుతున్నా...ఎవరికీ భయపడొద్దు..అణగదొక్కాలని చూస్తారు కానీ ఎవరికీ భయపొద్దని కాంగ్రెస్ బిడ్డలు గబ్బర్‌సింగ్‌లా పోరాడాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ సమాజం అంతా కలిసి సంఘటితంగా పోరాడాలని ప్రజా తెలంగాణ స్థాపిద్దామన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఒక్కటే చెబుతన్నానని, తమది రాజకీయ బంధం కాదనీ, కుటుంబ బంధమన్నారు. తెలంగాణలో ఒకే కుటంబం బాగుబడి భోగభాగ్యాలతో విరాజిల్లుతుందన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చినా తెలంగాణ కలను నిజం చేసుకుందామని, పేదలను, రైతులకు, వెనుకబడిన, దళితులను, బడుడు బలహీన వర్గాలకు సమన్యాయం చేసుకుందామని స్పష్టం చేశారు. చత్తీస్‌ఘడ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా గ్యారంటీలను ఒకే సంతకంతో అమలు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల నుంచి దోచుకున్న సీఎం కేసీఆర్ దోచుకున్న ప్రతి రూపాయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కక్కిస్తామన్నారు.

ప్రతి అధికారి తమకు కేటాయించిన బాధ్యతలను
బాధ్యతాయుతంగా నిర్వహించాలి

నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 31 ప్రభాతవార్త : శాసన సభ ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం ఉదయం విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్ఎస్టి, ఎఫ్ఎస్‌టి టీం అధికారులతో నిర్వహించి సమావేశంలో ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ నుండి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు నిబంధనలు రాజకీయ పార్టీ ఉల్లంఘించకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను (సి విజిల్ యాప్) ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ ద్వారా ప్రతిఒక్క పౌరుడు తన దృష్టికి వచ్చిన ఎన్నికల ఉల్లంఘన కార్యక్రమాలను ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన, అభ్యర్థుల దుష్ప్రవర్తన సంబంధిత ఫొటోలు విడియోలను సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు. సీ విజిల్ యాప్‌లో వచ్చే ఫిర్యాదులను టీంలకు తెలియజేయడం జరుగుతుందని వాటి లో 15 నిమిషాలలో వచ్చిన ఫిర్యాదు స్థలానికి చేరుకుని అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి సి విజిల్ అప్‌లోడ్ చేయాలని 100 నిమిషాలలో పరిస్థితులను పొందుపరచాలన్నారు. మండల కేంద్రాలలో రహదారులలో కాకుండా గ్రామాలలో కూడా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ప్రతీది విడియో కవరేజ్ చేయాలని సూచించారు. సీ విజిల్ యాప్‌పై కూడా అవగాహన ఉండాలని ప్రతి ఒక్కరు సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఎస్‌డిసి రాజేందర్‌గౌడ్, ఈఈ పిఆర్ నరెందర్, కన్యాకుమారి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత..

రూ.11లక్షల నగదు గ్రీవియస్ కమిటికి అప్పగింత

కృష్ణ,అక్టోబరు 31 ప్రభాతవార్త : కృష్ణ మండలంలోని చేగుంట చెక్‌పోస్టు దగ్గర మంగళవారం కృష్ణ పోలీసులు వాహనాల తనిఖీలలో సైదాపూర్ నుండి రాయచూరు జిల్లా మాన్వి వెళ్తున్న రాజశేఖర్ అనే వ్యక్తి కారులో 11లక్షల రూపాయలు పట్టుకుని సీజ్‌చేసి ఆడబ్బులను గ్రీవియస్ కమిటికి అప్పగించడం జరుగుతుందని మక్తల్ సిఐ రామ్‌లాల్, ఎస్సై విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకెళ్తే వాటికి సంబంధించిన వివరాలు తప్పకుండా ఉండాలని లేని ఎడల డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

నగదును సీజ్ చేసిన పోలీసులు

సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా
అధికారులు నిర్వహించాలి:కలెక్టర్

ఎన్నికల అధికారుల శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

ఇటిక్యాల,అక్టోబరు 31 ప్రభాతవార్త : వచ్చేనెల నవంబర్ 30వ తేదీన ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు, ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తా ఏకశిలా పాఠశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పిఓ, ఎపిఓలు పోలింగ్ బూతులలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఇదివరకు ఎన్నికల విధులు నిర్వర్తించిన వారు సైతం ట్రైనింగ్ క్లాసులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల విధులకు సంబంధించిన నియమ నిబంధనలతో కూడిన పూర్తి మెటీరియల్‌ను అందించడం జరిగిందని, జాగ్రత్తగా విధులు నిర్వర్తిస్తే ఎలాంటి తప్పులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్‌ను ఉదయం ఆరు గంటలకు చేపట్టాలని సూచించారు. మాక్‌పోల్ నిర్వహించిన - మిగతా4లో..

ఎబిసిడి వర్గీకరణ బిల్లు పట్ల ప్రధానమంత్రి..!

నాలుగు గోడల మధ్య హామీ ఇవ్వడం కాదు
నవంబర్‌లో జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభ ద్వారా
స్పష్టమైన హామీ ఇచ్చి మాదిగ ఉపకులాల ప్రజలకు న్యాయం చేయాలి
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

హాజరైన ప్రజలు

ధరూర్, అక్టోబరు 31 ప్రభాతవార్త : మండలంలోని చింతరేవుల గ్రామంలో సోమవారం రాత్రి ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల సన్నాహక సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణకై పార్లమెంటులో ఎస్సీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలనే డిమాండ్‌తో అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు కాళ్లకు బబ్బలొచ్చినా, శరీరం సహకరించకపోయిన జాతి ప్రజల బాగుకోసం ఎక్కడా కూడా వెనుకంజ వేయకుండా విజయవంతంగా మాదిగల విశ్వరూప పాదయాత్రను కొనసాగించామన్నారు. అదేవిధంగా విరామం లేకుండా పాదయాత్ర ముగిసిన వెంటనే మళ్లీ మాదిగల విశ్వరూప రథయాత్ర చేపట్టడం అంటే మాదిగ ఉపకులాల ప్రజలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మరోసారి మాదిగల విశ్వరూప రథయాత్ర చేపట్టడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా మాదిగ ఉపకులాల ప్రజలు ఎవరు ఏ రాజకీయ పార్టీలో ఉన్నాకాని జాతి భవిష్యత్తు, అభివృద్ధి పట్ల అందరూ ఏకమై నవంబర్ 19న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభను విజయవంతం చేసిమాదిగల సత్తా, మాదిగల తడాఖా చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పట్ల ప్రభుత్వాలు కమషన్‌లు వేసిన కానీ పార్లమెంటులో ఎబిసిడి పట్ల తమ చిత్తశుద్ధి చాటాల్సిన సమయంలో మౌనంగా ఉండడమంటే మాదిగలను మోసం చేయడమే అన్నారు. నాడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఎస్సీ ఉపకులాల విద్యార్థులు 20 వేల ఉద్యోగాలు సంపాదించారన్నారు. అంతేకాకుండా నా మాదిగ సోదరులు కూడా ఎస్సీ రిజర్వేషన్ వల్ల ఎమ్మెల్యే, ఎంపిలుగా ఎదిగారన్నారు. మాదిగలు అన్ని రంగాల్లో ఎదుగుతున్న సమయాన్ని జీర్ణించుకోలేని మాల సోదరులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి ఎస్సీ రిజర్వేషన్ కొట్టివేసిందన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్న సమయంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎంపి పదవులు ఇస్తామన్నా కాని వాటిని కాలదన్ని నాజాతి ప్రజల ఏకైక లక్ష్యం ఎబిసిడి వర్గీకరణ ముఖ్యం అంటూ ఏ రోజు ఎమ్మార్పీఎస్ కండువా కాకుండా ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోలేదన్నారు. నాలో స్వార్థం అనేది ఉంటే ఎప్పుడో ఏదోఒక రాజకీయ పార్టీలో చేరి ఎమ్మెల్యేగానో, ఎంపిగానో లబ్ది పొందవచ్చు కాని నాజాతి ప్రజలకు నేను అనుకున్న ఫలాలు ఇవ్వలేననే ఉద్దేశంతో ఏ రాజకీయ పార్టీలో చేరదల్చుకోలేదన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పార్లమెంటులో ఎబిసిడి వర్గీకరణ బిల్లు ఆమోదం చేస్తామని చెప్పి నే

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచి చెన్నమ్మ..

భూత్పూర్,అక్టోబర్ 31,ప్రభాతవార్త : అమిస్తాపూర్ మాజీ సర్పంచి, జిల్లా రైతు సమన్వయ సమితీ సభ్యురాలు కెండ్యాల చెన్నమ్మ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.డీసీసీ అధ్యక్షుడు,దేవరకద్ర అసెంబ్లీ అభ్యర్థి జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్),పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌ల సమక్షంలో చెన్నమ్మ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు,కాంగ్రెస్ దేవరకద్ర అసెంబ్లీ అభ్యర్థి జీఎంఆర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆల తన స్వప్రయోజనాలకే అధిక ప్రాధాన్యతనిస్తున్నారని,ఎమ్మెల్యే దోచుకోవడం,దాచుకోవడం తప్పా సామాన్యులకు ఒరగబెట్టిందేమి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు.ముప్పయ్ వేల మెజారిటీతో ఎమ్మెల్యే ఆలపై విజయం సాధించి దేవరకద్ర గడ్డపై కాంగ్రెస్ జెండానెగురవే స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొహ్మద్ సాధిక్,లిక్కి విజయ్‌గౌడ్, పద్మ, నరేందర్,మహబూబ్ పాషా,ఆగిరి రవి, పవన్,టైలర్ జహంగీర్,మన్నాన్,రాజు,శివశంకర్, అఫ్రోజ్,ముస్తాఖ్,తౌఫిక్,ఇమ్రాన్, హిద్దు, బత్తుల మల్లేష్,నర్సింహులు,శ్రీను,ఇబ్రహీం,ఇంతియాజ్, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..!!

బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి సూచన

భూత్పూర్,అక్టోబర్ 31,ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ గడిచిన పదేళ్ల కాలంలో తెలంగాణలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లయిన ప్రజలకు వివరించాలని భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు సూచించారు. మంగళవారం భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు.రైతు బంధు,రైతు బీమా,దళిత బంధు,ఆసరా ఫించన్లు,మిషన్ భగీరథ వంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యురాలు పద్యాబా లస్వామి,ఉప సర్పంచి గౌస్,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహాతో పాటు నాయకులు సుదర్శన్ గౌడ్,తిరుపతిరెడ్డి,నాగన్న,జక్కిరెడ్డి,శేఖర్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,నర్సింహ్మారెడ్డి,రఘురెడ్డి,మల్లిఖార్జున్, సాయినాథ్,ఊషన్న,రఘు,శివ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అమిస్తాపూర్‌లో బీఆర్ఎస్‌లో ఇంటింటి ప్రచారం..!!

భూత్పూర్,అక్టోబర్ 31,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణంలో ఐదు,ఆరో వార్డులలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఆరో వార్డు కౌన్సిలర్ రామకృష్ణతో కలిసి అమిస్తాపూర్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మూస బాలస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభి వృద్ధిని చూసి ఎమ్మెల్యే ఆలకు ఓటు వేయాలని వార్డుల ప్రజలను కోరారు.సీఎం కేసీఆర్ చేస్తున్న, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్,శివరాజు తదితరులు పాల్గొన్నారు.

గోపన్నపల్లెలో మాజీ ఎంపిపి జోరు ప్రచారం..!!

భూత్పూర్,అక్టోబర్ 31,ప్రభాతవార్త: భూత్పూర్ మాజీ ఎంపిపి రాచూరి చంద్రమౌళి మంగళవారం మండలంలోని గోపన్నపల్లెలో తన సామాజిక వర్గమైన బేడ బుడగ జంగాల కుటుంబాలను కలిసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు పలికి బుడగ జంగాల ఓట్లు చీలకుండా ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే వేయాలని కోరారు.గోపన్నపల్లెలో జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు వల్ల ఆర్థికంగా,సామాజికంగా వెనకబడిన బుడగ జంగాల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని చంద్రమౌళి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుడగ జంగాల నాయకులు మోతే వెంకట్‌రాములు,మిర్యాల రాములు,రాచూరి నరేందర్,సన్మండ్ల ఎల్లేష్,సన్మండ్ల చంటి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు..

మూసాపేట,అక్టోబరు 31 ప్రభాతవార్త : మూసాపేట మండల పరిధిలోని చక్రాపూర్ గ్రామంలో జడ్పీటిసి ఇంద్రయ్య సాగర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం జడ్పీటిసి ఇంద్రయ్య సాగర్ మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తుందని గ్రామాలకు గ్రామాలు ఐక్యంగా బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తామని తెలుపుతున్నారని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో జడ్పీటిసి ఇంద్రయ్యసాగర్,మండల కో ఆప్షన్ ఎండి జమీర్,చక్రాపూర్ సర్పంచ్ శైలజా ప్రకాష్‌రెడ్డి,మండలంలోని గ్రామాలకు చెందిన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరంజన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం..

మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి..

వనపర్తి క్రైం,అక్టోబర్31,ప్రభాతవార్త: బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి,కూతురు తేజస్విని ప్రజలను కోరారు. మంగళవారం పెద్ద మందడి మండలం మనిగిల్ల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి ప్రజలకు చేరువలో ఉన్న నాయకుడిని ప్రజలు విస్మరించరని అందుకు నిదర్శనం 2018 ఎన్నికలని వనపర్తి చరిత్రలోనే అద్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపించా రని గుర్తు చేశారు.ప్రజలు ఎంత మెజారిటీపి ఇచ్చారో అంతే వేగంగా అభివృద్ధి చేసి చూపించాడని మరొకసారి ఆశీర్వదించి భారీ మెజారిటీని వివరించారు.ఈ కార్యక్రమంలో మధులత,అక్కల జ్యోతి, అనురాధ,సాయిలీల,కొమ్ము లక్ష్మీ తదితర మహిళ నాయకురాలు,నాయకులు శ్రీనివాస్ గౌడ్,మో హన్,సూర్యవశం గిరి,శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబేరి సభకు భారీగా బయలుదేరిన నాయకులు,కార్యకర్తలు

వీపనగండ్ల,నవంబర్ 1,ప్రభాతవార్త : కొల్లాపూర్ లో జరిగే పాలమూరు ప్రజాబేరి బహిరంగ సభకు వీపనగండ్ల మండల కేంద్రం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా విధుల గుండా తిరుగుతూ బహిరంగ సభకు బయలుదేరారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్,గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి,మాజీ రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య ఆధ్వర్యంలో బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా బయలుదేరారు. బహిరంగ సభకు బయలుదేరే ముందు డప్పులతో డోలు,వాయిద్యాలతో నాయకులు కార్యకర్తలు సభకు అధికసంఖ్యలో వాహనాలలో బయలుదేరారు.ఈ కార్యక్రమంలో పోతుల వెంకట్ రెడ్డి,ఎస్ రవీందర్ రెడ్డి,గోపి,వైయస్ వెంకటయ్య,ఆదయ్య, ఆంజనేయులు,వార్డ్ మెంబర్ కృష్ణ,వార్డ్ మెంబర్ఎల్లయ్య,తులసి,ముత్యాలు,గడ్డమీద ఆంజనేయులు,గొల్లఆంజనేయులు,సత్తయ్య, తేజమ్మ,జ్యోతితో పాటు తదితర మహిళలు ఈ సభకు బయలుదేరిన వారిలో ఉన్నారు.

అవకాశం ఇవ్వండి ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా..

మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి

2,వాకిటి శ్రీహరిని ఘనంగా సన్మానించిన పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశమ్ నాగరాజు గౌడ్

అమరచింతలో మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరిని శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం

అమరచింత,అక్టోబర్ 31,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గం అభ్యర్థిగా అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని మక్తల్ ప్రజలు ఆదరిస్తే మిమ్మలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు.మంగళవారం అమరచింత పట్టణానికి కాంగ్రెస్ టికెట్ పొంది మొదటిసారి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలను కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే రైతులకు రెండు లక్షల రుణమాఫీ,500 కే మహిళలకు వంటగ్యా సిలిండర్,వృద్ధులకు పెన్షన్ 4000,మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఆయన అన్నారు.మక్తల్ నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిందని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆయన అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసేది కాక మళ్లి దళిత బంధు పేరుతో దళిత గిరిజనులను మోసం చేయడానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పండుతుందని దళితులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.ఎన్నికలలో టిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు మీ ముందుకు వస్తున్నారని అలాంటి మాటలు నమ్మకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సబండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు,నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు విష్ణు,హనుమంతు నాయక్,దుబాయ్ మైను,తౌఫిక్,శ్యామ్,గడ్డం శ్రీకాంత్ సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు,వాకిటి శ్రీహరిని సన్మానిస్తున్న పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

కష్టం ఉన్నచోట కాంగ్రెస్ ఉంటుంది..

సిబిఎం ట్రస్టు ఛైర్మన్ డా. చిక్కుడు అనురాధ

తాడూరు గ్రామస్తులతో మాట్లాడుతున్న డా. చిక్కుడు అనురాధ

ఉప్పునుంతల,అక్టోబరు 31 ప్రభాతవార్త : ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉండి ఆదుకుంటుందని అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్టు ఛైర్మన్ అమ్రాబాద్ జడ్పీటిసి డా. చిక్కుడు అనురాధ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని తాడూరు గ్రామానికి చెందిన కార్యకర్తలతో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200ల యూనిట్ల విద్యుత్, రూ.5లక్షలకు ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ గృహలక్ష్మి పేరుతో మోసం చేసింది తప్ప ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని అన్నారు. ప్రతి పల్లెకు, ప్రతి గ్రామానికి మూడుపంటలకు సాగునీరు అందిస్తామన్నారు. తాము ఓట్ల మనుషులముకామని కష్టంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీని,పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ గ్రామాలలో అభివృద్ధి చేపట్టాలని లక్ష్యంతో మీ ముందుకు వస్తున్నామన్నారు.అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా.చిక్కుడువంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరించాలని ఆమె కోరారు. వివిధ పార్టీల నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి ఆధ్వర్యంలో డా.చిక్కుడు అనురాధ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరడంతోవారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డా. చిక్కుడు అనురాధతో పాటు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి,జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ వేముల నరసింహారావు, తిరుపతయ్య యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, ఎల్లయ్య, తిమ్మారెడ్డి, శివారెడ్డి, అశోక్, సైదులు, శివ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలి..

అచ్చంపేట ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి డా.గువ్వల బాలరాజు

కొత్త రాంనగర్‌లో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న గువ్వల బాలరాజు

ఉప్పునుంతల,అక్టోబరు31 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున బలపరిచిన తనను అచ్చంపేట ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే లక్ష్యంగా కార్యకర్తలు,ప్రజలు ఆదరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.గువ్వల బాలరాజును గెలిపించుకోవాలని ఆయన కోరారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన కొత్త రాంనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేటలో అభివృద్ధి ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోనే సాధ్యపడుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెనుకబడి పోతామని, మరోసారి అచ్చంపేట గడ్డపై గులాబీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్‌లోకి వచ్చిన వారికి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉప్పునుంతల బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు మేడమోని శ్రీనివాసులు, సిహెచ్ రాజు, సాయిబాబు, వరలమ్మ, బంగారమ్మ, అలివేల, రాజు, కృష్ణయ్య, వెంకటయ్య, హరీష్, కొత్త రాంనగర్ కాలనీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలి..

- జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్‌బాబు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలిన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్‌బాబు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులతో సమావేశం నిర్వహించి వారి విధులపై శిక్షణ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ సా ్వడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీంలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇప్పటికే నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ శాసనసభ నియోజకవర్గాలకు జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కానీ ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందం, వీఎస్‌టీ, వీవీటీలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు రోడ్‌షోలు అన్నింటిని వీడియో సర్వేయలైన్స్ టీం సభ్యులు రికార్డుంగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందించడం జరుగుతుందని, అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షోడో అబ్జర్వేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల శిక్షణ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి నర్సింగ్‌రావు, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట సహాయ వ్యయ పరిశీలకులు రాజశేఖర్, రవికుమార్, శ్రీరాములు, ఏపీఆర్‌ఓ తిరుపతయ్య, లక్ష్మణ్, వ్యయ పర్యవేక్షణ సిబ్బంది మధు, శ్యాంబాబు తదితరులు ఉన్నారు.

నేడు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం..

సత్యనారాయణ గౌడ్,ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి.. ముఖ్య అతిథులుగా ఎంపీ రాములు,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల,నవంబర్ 1,ప్రభాతవార్త : వీపనగండ్ల మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంల ఉంటుందని ఎంపీపీ కమలేశ్వరరావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత,మల్లయ్య యాదవ్ తెలియజేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎంపీ పి.రాములు,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలియజేశారు.నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు ఎలా తీసుకెళ్లాలి,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం ఏ విధంగా కృషి చేయాలి అనే అంశం పైన,కొల్లాపూర్ గడ్డమీద బిఆర్ఎస్ జండా ఎగరవేయడానికి కార్యకర్తలు ఏవిధంగా పనిచేయాలని విషయం పైన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని అందుకే మండల కేంద్రంలోని ప్రతి గ్రామ బిఆర్ఎస్ సర్పంచులు,కార్యకర్తలు ఈ సమావేశానికి విధిగా హాజరు కావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాధురి కిరణ్ గౌడ్,తూముకుంట సింగిల్ విండో డైరెక్టర్ రామన్ గౌడ్,యువ నాయకులు కరుణాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు పంపిణీ...

- జిల్లా మెటిరీయల్ మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారి కార్తీక్

ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల ముఖ్య పత్రాలు, సామాగ్రిని ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల మెటిరీయల్ మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారి కార్తీక్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం నుంచి నియోజకవర్గాల అధికారులకు తరలించారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన మార్గదర్శకాలను సామాగ్రిని పూర్తి స్థాయిలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల అధికారులకు సంబంధించిన ప్రతి అంశాల అవగాహన పత్రాలతో పాటు సామాగ్రిని నియోజకవర్గాలకు పంపించడం జరిగిందని, ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ నోడల్ అధికారి కార్తీక్ తెలిపారు. ప్రిసైడింగ్ అధికారుల నుంచి రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన ఎన్నికల సంఘం విడుదల చేసిన మార్గదర్శకాల చేతి పుస్తకాలను, నామినేషన్ పత్రాలను, మార్గదర్శకాలను పూర్తి స్థాయిలో రిటర్నింగ్ అధికారులకు చేరవేయడం జరిగిందని తెలిపారు.

వీరభద్రస్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన

ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ధరూర్,అక్టోబరు 31 ప్రభాతవార్త : మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో గల గట్టుపైన గ్రామస్తులంతా కలిసి ప్రతిష్టిస్తున్న సాక్షి గణపతి, వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులంతా ఐక్యమత్యంతో చాలాగొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, భవిష్యత్తులో మనమంతా కలిసి మహోన్నతమైన గుడి ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి పరచుకుందామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీరాములు, మండల ట్రెజరీ గాళ్ల ఆనందరెడ్డి, కేశన్నగారి రాఘవేంద్ర, మాన్‌దొడ్డి రఘు, ఉప్పేటి రాకేష్, బంట్రోతు శ్రీను, ప్రతాప్, నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, కేశన్న, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..

పానుగల్,అక్టోబర్ 31,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఆదిరాజు (45) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పానుగల్ ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మృతుని కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడుతూ అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తిరుపతయ్య నాయుడు మాజీ సర్పంచ్ ఆది చంద్రయ్య నాయకులు హనుమంతు రమేష్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి,అక్టోబరు31 ప్రభాతవార్త:శాయిన్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకు లు డా. కూచు కుళ్ల రాజేష్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వా నిం చారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన యువ నాయకులు వేముల శివ,మాజీ ఉపసర్పంచ్ కటిక బాలాజీ, ఋషి కురుమయ్య, ఋషి సురెందర్ తదితులు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అవంతి శంకర్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి:ఆర్డీఓ వెంకట్‌రెడ్డి

బిజినేపల్లి,అక్టోబరు 31 ప్రభాతవార్త : స

ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి జంగన్న ముదిరాజ్

భూత్పూర్, అక్టోబర్31, ప్రభాతవార్త: దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మె ల్యే బరిలో మరో కొత్త అభ్యర్థి తెం పైకి వచ్చారు. ధర్మ సమాజ్ పార్టీ అనే కొత్త పార్టీ తరఫున భూత్పూర్ మండలానికి చెందిన జంగన్న ముదిరాజ్‌కు ధర్మ సమాజ్ పార్టీ నుంచి టికెట్ లభించింది. ఈ సందర్భంగా అభ్యర్థి జంగ న్న ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం నుంచి తాను ఎన్నికల బరిలో ఉన్నానని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర అన్ని సదుపాయాలు కల్పించాలి

ఆడపిల్లలను రక్షించుకుందాం.. ఆడపిల్లలను చదివిద్దాం!

మాట్లాడుతున్న అనిత

మక్తల్, అక్టోబరు31 ప్రభాతవార్త: మక్తల్ ప్రాజెక్టు మాగనూరు కరుణి సెంటర్ పరిధిలో జెండర్ స్పెషలిస్టు అనిత మోటార్ రేణుక మాట్లాడుతూ సమా జంలో ఆడపిల్లలను వివ క్షత నుండి కాపాడాలని మహిళలకు ఆర్థికంగా అభి వృద్ధి పరచాలని బాల్య వివాహాలను అరిక ట్టాలని గృహ హత్యలు నివారించా లని బాలల ను పనిలో పెట్టకూడదని బాలలపట్ల మహిళల పట్ల హింసను నివారించాలని వృద్ధులను, అనాథలను ఆదరించాలని తెలియజేశారు. సమా జంలో మహిళలకు తగిన గౌరవం కలిగే విధంగా ప్రతి ఒక్కరం సమాజంలో మార్పు తీసు కురావాలని అన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ గిరిజ, సూపర్ వైజర్ స్వర్ణలత, మాగనూరు సెక్టార్‌రాజేశ్వరి, మల్లీశ్వరి, అమ్మక్క తదితర సూపర్‌వై జర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్

చిన్నచింతకుంట, అక్టోబరు31 ప్రభాతవార్త: మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నేత కె. దామోదర్, కాంగ్రెస్ అభ్యర్థి జి. మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళ వారం అమ్మాపూర్‌లోని రాజారాంభూపాల్ స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు మాజీ సర్పంచ్ దామోదర్ తెలిపారు.

యువతకు స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

బిజెపి రాష్ట్ర నాయకులు దేవరకద్ర బాలన్న

మందకృష్ణను శాలువాతో సత్కరిస్తున్న బిజెపి నేత దేవరకద్ర బాలన్న

చిన్నచింతకుంట, అక్టోబరు31 ప్రభాతవార్త: దేశ సమైక్యత కోసం పాటుపడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బిజెపి రాష్ట్ర నాయకులు దేవం కద్ర బాలన్న అన్నారు. మంగళవారం కొత్తకోటలోని ఆయన స్వగృహంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ యువతకు స్ఫూర్తి ప్రధాత వల్లభాయ్ పటేల్ అని ఆయన ఆశయా లకై ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకులుమందకృష్ణ మాదిగపాదయాత్రకు సంఘీభావం ప్రకటించి ఆయన నుశాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన మంగళగిరి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుం బాన్ని సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ కుటుంబాన్ని పరామ ర్శించి మృతురాలి భర్త కృష్ణయ్యకు రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, జోగయ్య, ఎర్ర శ్రీను, కిష్టాలు, మహేష్, భరత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమిస్తాం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

- జిల్లెల్ల గ్రామం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి చేరిక

కల్వకుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: కల్వకుర్తిలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని జిల్లెల్ల గ్రామ నాయకులు, యువకులు తెలిపారు. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ పెత్తనానికి చరమగీతం పాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

పేద ప్రజల బతుకులు మారాలంటే

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

◆పేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికరెడ్డి

కోయిల్‌కొండ, అక్టోబరు31 ప్రభాతవార్త: నిరుపేద ప్రజల బతుకులు మారా లంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని నారాయణపేట నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్లాబాద్, మల్లాపూర్, సూరారం, లింగాల్‌చేడ్, బూరు గుపల్లి, చంద్రాస్‌పల్లి తదితర గ్రామాలలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణి కరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు పర్ణికరెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ బోనాలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పర్ణికరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీల పథకం పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పారీ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయి ఉపాధి కరువైందన్నారు. చదువుకున్న యువత కొలువులు లేక రోడ్ల వెంబడి తిరగడం ప్రభుత్వం నేర్చిన పనితీరు అన్నారు. వివిధ గ్రామాలలో భారీ సంఖ్యలో వివిధ పార్టీల నుంచి పర్ణికరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికి పర్ణికరెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై. విద్యా సాగర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవిందర్, నారాయణ పేట కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రవినాయక్, మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకిళ్ల ఎంపిటిసి మహెందర్ నాయ క్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం. రామునాయక్, మాజీ ఎంపిపి వై. మహెందర్‌గౌడ్, కొతలాబాద్ సర్పంచ్ చరిత దయాకర్‌రెడ్డి, ఎంపిటిసి సత్తయ్యగౌడ్, బాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నారాయణ పేట నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎం. రామస్వామి, పిట్ల శేఖర్, జమాల్‌పూర్ నరేష్ పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ పాటు పడాలి

-అదనపు కలెక్టర్ సీతారామారావు

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్31 ప్రభాతవార్త: దేశ సమగ్రత, ఐక్య తలను పెపొందించేందుకు ప్రతి ఒక్కరు పాటు పడాలని నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు. మంగళవారం భారతదేశ మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయి పటేల్‌కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి హోంశాఖ మంత్రిగా పని చేసిన వల్లభాయిపటేల్ ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. వారి సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాల న్నారు. అనంతరం జిల్లా భూగర్భజల శాఖ అధికారిణి రమాదేవి రాష్ట్రీయ ఏక్తా దివాస్‌పై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. దేశం యొక్క ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటానికి నన్ను నేను అంకితం చేసుకుంటానని మరియు నా తోటి దేశస్థులలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీని వాసులు, జిల్లా అధికారులు రమాదేవి, నర్సింగ్‌రావు, రామ్‌లాల్, శ్రీధర్ జీ, కృష్ణ, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, బాబు, కలెక్టరేట్ అన్ని కార్యాలయాల అధికారులు తదితరులు ఉన్నారు.

మేనిఫెస్టోలో పెట్టిన అంశాలన్ని అమలు చేస్తాం

● వాకిటి శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి ● కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిని ఆశీర్వదించండి: మేనిఫెస్టో సభ్యుడు హర్షవర్ధన్‌రెడ్డి

మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు 31 ప్రభాతవార్త: కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలన్ని అమలు చేస్తామని ఉద్యోగస్తుల పెండింగ్‌లో ఉన్న సమ స్యలన్నింటిని అమలు చేస్తామని, నిరుద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని ఈ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సంగంబండ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తా మని మేనిఫెస్టో సభ్యుడు హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బడుగు, బలహీన వర్గాల నేత వాకిటి శ్రీహరి అని అలాంటి వ్యక్తికి ఓటువేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని అన్నారు. మక్తల్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్య ర్థి వాకిటి శ్రీహరి, పట్టణ అధ్యక్షుడు గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖ్య అతిథిగా హర్షవర్ధన్‌రెడ్డి హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల అసెంబ్లీ ఎన్నికలు చరిత్రలో స్థానిక మక్తల్ వ్యక్తికి టికెట్ ఇవ్వడం మొదటిసారి అని ఈ ప్రాంత సమస్యల గురించి అవగాహన ఉన్న వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. తెలంగాణలో యువకులను రైతులను, ఉద్యోగస్తులను చివరికి సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని అరచేతిలో వైకుంఠం చూపించారని నిజం తెలుసు కున్న ప్రజలు కెసిఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. సాగునీటి ప్రాజెక్టులో ముంపుకు గురైన గ్రామాలు నిర్వాసిత గ్రామాల ప్రజలకు నష్టపరిహారం అందలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన మక్తల్ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని, ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి తీసుకెళ్లడానికి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుతున్నారని అందుకు పార్టీ పరంగా తమవంతు కృషి చేస్తున్నా మన్నారు. మీ ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉండే గత పాలకులు స్థానిక ఎమ్మెల్యే ఒంద్రుమట్టి, ఇసుక మాఫియాతో పాటు కోట్లు సంపాదించారని నేడు వాటిని ఖర్చుపెట్టడం కొరకు గ్రామ ప్రజలకు వస్తున్నారని అలాంటి వ్యక్తికి మన ఓటుద్వారా తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఇందిరా గాంధి వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కార్యాలయంలో వారి చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, నర్సింలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి

కోదండపురం, పుటాన్‌దొడ్డిలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్

ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన సంపత్‌కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు

ఇటిక్యాల, అక్టోబరు 31 ప్రభాతవార్త: వచ్చేనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే రాష్ట్రం అభివృద్ధి జరిగి పేద ప్రజలకు పథకాలు అందుతాయని కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ప్రజలకు వివరించారు. పోలవరం మండల పరిధిలోని కోదండపురం, పుటాన్‌దొడ్డి గ్రామాలలో అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పేద ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాల ద్వారా అందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అలంపూర్ నుండి అధికారపార్టీ నుండి గెలిచిన వారు అభివృద్ధిని పట్టిం చుకోలేదని కాలువల ద్వారా సాగునీరు విడుదలకు చర్యలు తీసుకోలేదని పేద ప్రజలకు సేవ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలన్నారు. అనం తరం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా జాతీయ రహదారిపై ఇందిరాగాంధి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎస్ఎస్సీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మె ల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. కార్యక్ర మంలో సర్పంచ్‌లు రవి, సుంకన్న, ఎర్రవల్లి, ఇటిక్యాల మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మెడికల్ మద్దిలేటి, రుక్మానందరెడ్డి, జగ న్నాథం, గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్

మళ్లీ బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జక్కా రఘునందన్‌రెడ్డి

బిజినేపల్లి, అక్టోబరు 31 ప్రభాతవార్త: కెసిఆర్ నాయకత్వంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని తిరిగి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జక్కా రఘు నందన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యా లయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడగాలని సూచిం చారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పాటును అందించే విధంగా మేనిఫెస్టో ఉందని అన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉందని, కందనూలు గడ్డపై తిరిగి గులాబీ జెండా రెపరెపలాడడం ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ శ్రేణులు అంతా సమన్వయంతో పని చేయాలని ప్రతి ఓటర్ను కలిసేలా గ్రామ గ్రామాన ముందస్తు ప్రణా ళిక రూపొందించుకుని ప్రచారం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ నాయనోళ్ల బాలరాజుగౌడ్, ఎంపిటిసిల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్, మాజీ మార్కెట్ ఛైర్మన్ కిరణ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులెందర్‌రెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు మూడవత్ రామునాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల దగ్గర అన్ని సదుపాయాలు కల్పించాలి

◆నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, అక్టోబరు31 ప్రభాతవార్త: త్వరలో జరిగే అసెం బ్లీ ఎన్నికలకు పోలింగ్ స్టేషన్‌లో అన్ని వసతులు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం నారాయణపేట పట్టణంలోని మార్కెట్ లైన్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్ సదుపాయం, త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, రాంపులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్ర మంలో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కల్వకుర్తికి రాహుల్‌గాంధీ రాక

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలో బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు బుధ వారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ విచ్చేయ చున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయ వంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని, వాటిపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ వివరణ ఇస్తారని, రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనపై ధ్వజమెత్తుతారని ఆయన తెలిపారు. అదే విధంగా మంగళవారం రాహుల్‌గాంధీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. బహిరంగ సభ ఏర్పాట్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేపడు తున్నారు. బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్య కర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి సభను విజయ వంతం చేయాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయభేరి యాత్రను విజయవంతం చేద్దాం!

వెల్దండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త: నేడు కల్వకుర్తి పట్టణంలోని మున్సి పల్ కార్యాలయం ప్రక్కన స్థలంలో నిర్వహించే విజయభేరి యాత్రకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న సభను విజయవంతం చేద్దామని మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గా నికి మొదటిసారిగా విచ్చేస్తున్న రాహుల్‌గాంధీ సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలి రావాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు మద్దతుగా పార్టీ అగ్రనేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గోళి రంజిత్‌రెడ్డి నియామకం

కల్వకుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గం యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన గోళి రంజిత్‌రెడ్డి నియమి తులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉత్త ర్వులు వెలువడినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంజి త్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి యువ జన కాంగ్రెస్‌లో సముచిత స్థానం కల్పించినందుకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తానని గోళి రంజిత్‌రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేద్దాం

సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు

కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని బీఎస్ ఎన్ఎల్ గ్రౌండ్‌లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డిలువిచ్చేస్తున్న బహిరంగ సభను విజ యవంతం చేద్దామని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కల్వకుర్తి నియో జకవర్గానికి మొదటిసారిగా విచ్చేస్తున్న రాహుల్‌గాంధీ సభకు నియోజక వర్గంలోని ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలి రావాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపుకు మద్ద తుగా పార్టీ అగ్రనేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు నిజామొద్దిన్, నరసింహారెడ్డి, బాల్‌రెడ్డి, అనిల్‌గౌడ్, రాములు, నాగరాజు, విజయేందర్‌రెడ్డి, బాలసాయిలు, ప్రతాప్ రెడ్డి, బంగారయ్య, ఆంజనేయులు, రాజునాయక్, ఆవ గణేష్, భీమయ్య తదితరులు ఉన్నారు.

యెన్నం భూపతిరెడ్డికి ఘన సన్మానం

వెల్దండ, అక్టోబర్ 31 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిని మండల కేంద్రానికి చెందిన మట్ట నాగేశ్వర్‌గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామన్నారు. కసిరెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కలిస కట్టుగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, నాయకులు పుల్లయ్య, నారాయణ, అంజయ్య, కాడూరాం, చెంద్యానాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

యెన్నం భూపతిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

రాహుల్‌గాంధీ రాకతో

కాంగ్రెస్ సభ సక్సెస్

కొల్లాపూర్, అక్టోబర్ 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత సాధించిన కాంగ్రెస్ పార్టీ రుణం తెలంగాణ ప్రజలు తీర్చుకోవాలని, కుటుంబ పాలనకు చరమగీతం పాడి దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా అభివర్ణించాలని కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు నిర్వహించిన కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాభేరి సభ మంగళవారం సభ సక్సెస్ అయ్యింది. ముందగా సభకు సోనియాగాంధీ తనయురాలు ప్రియాంకగా వస్తున్నారని ప్రచారం నిర్వహించారు. చివరి నిముషంలో ప్రియాంక గాంధీ రావడం లేదని ప్రలు ఒకంత నిరాశ నిస్పృహాలకు గురయ్యారు. 2 గంటల వ్యవధిలోనే ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాహుల్‌గాంధీని హైదరాబాద్‌కు పిలిపించి అక్కడి నుంచి పలు సాంకేతిక లోపాలు ఉన్నప్పటికి హెలికాప్టర్‌లో సభాస్థలికి చేరుకున్నారు. దీంతో ఒక్కసారిగా ప్రజల ఆధరాభిమానాలతో సభ ప్రాంగణం మారుమోగింది. రాహుల్‌గాంధీ రావడంతోసభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాల్లో మునిగి తేలారు. ఏదీ ఏమైనాకొల్లాపూర్ కాంగ్రెస్ సభ లక్షన్నర మందితో సక్సెస్ కావడం దక్షిణ తెలంగాణలో మొదటి సభగా అభివర్ణించారు. గత 40 సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ నియోజకవర్గానికి రావడం, ఆ తర్వాత ఆమె వర్ధంతి రోజే ఆమె మనువడు రాహుల్ గాంధీకొల్లాపూర్‌సభకురావడంతోకొల్లాపూర్‌ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా అధికారులు నిర్వహించాలి : కలెక్టర్

ఎన్నికల శిక్షణ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

తరువాత తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలని, జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా, పారదర్శకంగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్‌లను సీల్ చేయడం, ఈవిఎంలు, వివి ప్యాట్‌ల ఉపయోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పనివీరు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ చంద్రకళ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, అలంపూర్ నియోజకవర్గ కేంద్రం తహసిల్దారనమంజుల, ఇటిక్యాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ నందిని, డిప్యూటి తహసిల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్లు, డిప్యూటి తహసిల్దార్లు, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గంలోని 8 మండలాల నుండి ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఎంఈఓలు ఉన్నారు.

తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది

సభలో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో/ నాగర్‌కర్నూల్ ప్రతినిధి,అక్టోబర్ 31, ప్రభాతవార్త : నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసినా పాలమూరు ప్రజా భేరీ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రియాంక గాంధీ సభకు రావాల్సి ఉండగా ఇతర రాష్ట్రాల్లో వరుస సభలతో ఆమె ఆర్యోగం దెబ్బతిన్న కార ణంగా పాలమూరు ప్రజలను బాధ పెట్టొద్దని హుటా హుటిన రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. హెలీక్యాప్టర్ లాండింగ్‌కు లేట్ అవు తుందని, ఇబ్బంది అని తెలిసినా తెగించి కొల్లాపూర్ ప్రజలను కలుసు కోవడానికి రాహుల్ గాంధీ వచ్చాడని చెప్పారు. రెండు సార్లు ముఖ్యమంత్రి అయి కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని మళ్లీ దోచుకునేందుకు మూడోసారి తననే ముఖ్యమంత్రి చేయమని కేసీఆర్ అడుగుతున్నారని ఇంకో లక్ష కోట్లు దోచుకోవడానికే అని ప్రజలు గమనించాలన్నారు. ఓన మాలు రాని దయాకరావు ఈరోజు మంత్రి అయ్యాడని, కేసీఆర్ కూతురు కవిత ఓడిపోతే ఎమ్మెల్సీ ఇచ్చాడని, కేవలం తన కుటుంబ సభ్యులు, అను చరులు బాగుపడేందుకు రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడని ఆరోపించారు. తెలంగాణ ఇచ్చినా సోనియమ్మకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. సోని యాగాంధీకి అండగా నిలవాల్సిన బాధ్యత మనకందరికీ ఉందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో గెలిపించుకోవాలన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తి కాలేదని, బీమా, నెట్టెపాడు, కోయిల్‌సాగర్, కేఎల్ఐ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న చందంగా మారిందన్నారు. పాలమూరు జిల్లాను పసిడి పంటల జిల్లాగా మార్చాలంటే మనవాడే ఉందన్నారు. ఈరోజు తనకు అవకావం ఉందని, మీలో ఒకడిగా ఉన్న తనకు 119మందికి అభ్యర్థులకు బీఫాంలు ఇచ్చే అవకాశం సోనియా గాంధీ కల్పించాలని ఆ తల్లి రుణం తీర్చు కోవాలంటే 14స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రతి కుటుంబా నికి అమలు చేస్తామని,ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామన్నారు. కేసీఆర్ మాత్రం అబద్దాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు రాదని చెబుతున్నారని, రైతులకు ఎకరాకు రూ.15వేలు అందజేస్తామని స్పష్టం చేశారు. ఉపాధిహామీ కూలీలకు రూ.12వేలు అందజేస్తామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. అప్పుడే పేదలకు ప్రతి వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి వాడలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. దుబ్బాక అభ్యర్థి మీద ఓ యువకుడు దాడి చేశాడని అయితే కాంగ్రెస్ అభ్యర్థి దాడి చేశాడని అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జూపల్లి గెలుపకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సీనియర్ నేత జగదీశ్వరావుకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందన్నారు.

జిల్లెల్ల గ్రామం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి చేరికలు

కల్వకుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: కల్వకుర్తిలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని జిల్లెల్ల గ్రామ నాయకులు, యువకులు తెలిపారు. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమనిఆయన ధీమా వ్యక్తంచేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అధికారపార్టీ పెత్తనానికి చరమగీతంపాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకు నేందుకు ప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.

జాతీయ సమైక్యత కోసం అందరూ భాగస్వాములు కావాలి

పదవ పటాలములో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నివాళులర్పించిన కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య

ఇటిక్యాల,అక్టోబరు31 ప్రభాతవార్త: జాతీయ సమైక్యత కోసం అందరు భాగస్వాములు కావాలని పదవ బెటాలియన్ కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల పదవ బెటాలియన్‌లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఈ సందర్భంగా బెటాలియన్ నుంచి ఎర్రవల్లి చౌరస్తా వరకు మార్చ్‌ఫాస్ట్ (పోలీస్ మార్చ్) చేశారు. జాతీయ సమైక్యత, సమగ్రత కోసం ప్రజలతో మమేకమై బెటాలియన్ సిబ్బంది మొత్తం ఎర్రవల్లి చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం బెటాలియన్ కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య మాట్లాడుతూ ప్రజలంతా పోలీసులకు ఎల్లవేళలా సహకారాలను అందజేస్తూ తమకు తోడుగా ఉంటే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తారని ఆ విధంగా అందరూ కలిసి మెలిసి జాతీయ సమైక్యతలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదే విధంగా పదవ బెటాలియన్‌లో కమాండెంట్ సాంబయ్య ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బెటాలియన్‌లో సామూహిక మొక్కలు నాటారు. అదేవిధంగా వీరమరణం పొంది అమరులైన పోలీస్ అమరవీరులకు జోహార్లు తెలిపారు. కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌లు నాగభూషణం, అనిల్‌కుమార్, ఆర్ఐలు రాజు,రాజారావు, గోపాల్, వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలోని జాతీయ రహదారిపై ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు

సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి నివాళులర్పించిన కమాండెంట్ సాంబయ్య, అసిస్టెంట్ కమాండెంట్‌లు

పదవ బెటాలియన్‌లో మొక్కలు నాటిన కమాండెంట్ సాంబయ్య, అధికారులు

మైనార్టీ సామాజిక వర్గ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్

- రాష్ట్రంలో 204 మైనార్టీ గురుకులాల ఏర్పాటు
- రూ.2500కోట్ల మైనార్టీ సబ్‌ప్లాన్
- రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్

కల్వకుర్తి, అక్టోబర్31 ప్రభాతవార్త: మైనార్టీ సామాజిక వర్గ అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ అని, రూ.2500కోట్లతో మైనార్టీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి ముస్లిం మైనార్టీ అభివృద్ధికి చేయూతనిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. మంగళవారం కల్వకుర్తిలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి మైనార్టీల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ భైక్ ర్యాలీ కల్వకుర్తి పట్టణంలోని పురవీధుల గుండా నిర్వహించారు. అనంతరం రాయల్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 204 మైనార్టీ గురుకులాల ఏర్పాటు చేసి ముస్లిం బిడ్డల చదువుకు చేయూతనివ్వడం జరిగిందన్నారు. 9 ఏళ్ల పాలనలో ఎలాంటి మత కల్లోలాలు లేవని పేర్కొంటూ తెలంగాణలో సీఎం కేసీఆర్ మతసామరస్యాన్ని పెంపొందించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ముస్లిం బిడ్డల చదువుకు రూ.20లక్షల సహాయం చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు, మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిలో భైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మైనార్టీ సోదరులకు అభివాదం చేస్తున్న దృశ్యం

బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని 15వ వార్డులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు సౌజన్య, బోజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కె.మనోహర్‌రెడ్డి, కోఆప్షన్ ఖలీల్, మాజీ మార్కెట్ డైరెక్టర్ తిరుపతయ్య, మురళి, భీమయ్య, పరిపూర్ణచారి, జితేందర్, మధుకర్‌రెడ్డి, ప్రకాష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ముఖ్య కార్యకర్తలతో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

బీఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలన

- రాహుల్‌గాంధీది త్యాగాలకుటుంబం - మాజీ మంత్రి జూపల్లి వ్యాఖ్యలు

కొల్లాపూర్, అక్టోబర్31 ప్రభాతవార్త: రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన కొనసాగుతుందని, పలు రంగాల్లో అవినీతి చోటు చేసుకుందని, కీలకమైన పలు శాఖలను తమ కుటుంబ సభ్యుల దగ్గర ఉంచుకొని దోపిడికి గురి చేస్తున్నారని రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి మాటలతో మోసం చేస్తున్నారని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలమూరు ప్రజా భేరి సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఇందిరాగాంధీ కుటుంబ త్యాగాల కుటుంబమని, ఇందిరాగాంధీ వర్ధంతి రోజే కొల్లాపూర్ బహిరంగసభ పెట్టడం జరిగిందని, వారి త్యాగాలను మరోసారి గుర్తుచేసుకొని వారి కుటుంబానికి అండగా నిలువాల్సిన నైతిక బాధ్యత ప్రజలకు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ముమ్మాటికి సోనియాగాంధీ త్యాగంతో కూడుకున్న నిర్ణయమన్నారు. విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ వచ్చింది తప్ప కేసీఆర్ పోరాటం వల్ల కాదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు తొడు దొంగలని, ఒకరికొకరు సహకరించుకుంట ప్రభుత్వాలను నడుపుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత ఎన్నికలుపాలమూరు పౌరుషం, కేసీఆర్ అహంకారానికి మధ్య జరుగుతున్నాయని, పాలమూరు బిడ్డలుగా 14 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి పాలమూరు పౌరుషాలను నింపాలని పిలుపునిచ్చారు. సోనియా, రాహుల్ గాంధీలకు ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్నారని, వారు ముమ్మాటికి త్యాగాల కుటుంబమన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రజా సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

బీఆర్ఎస్‌ను కృష్ణా నదీలో కలుపాలి

-సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క

కొల్లాపూర్, అక్టోబర్31 ప్రభాతవార్త: రాష్ట్రంలో గత పదేళ్లుగా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని, రాష్ట్ర ఏర్పాటులోని నీళ్లు, నిధులు, నియామకాల కోసం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి నేడు అవేవి కల్పించకుండా, ప్రజలను, యువతను మోసం చేశారని సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం కొల్లాపూర్‌లో నిర్వహించిన పాలమూరు ప్రజా భేరి సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కృష్ణ, గోదావరి నదుల మధ్యన సాగునీటి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ప్రాజెక్టులను నిర్మించి సాగునీరు అందించిందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వకుండా ప్రజలను, రైతులను మోసం చేస్తుందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని కృష్ణా నదీలో కలుపాలని పిలుపునిచ్చారు. కొల్లాపూర్‌లో నిర్వహించే పాలమూరు ప్రజాభేరి సభ రాష్ట్ర గతిని మార్చేసభ అని, ఇది కాంగ్రెస్ పార్టీకి ముందస్తు విజయోత్సవ సభ అని అన్నారు. హర్షవర్ధన్‌రెడ్డి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి కమిషన్ల కోసం పార్టీలు మారిన వ్యక్తిని ఎన్నికల్లో అతన్ని ఇంటింకి పంపించాలని, మాజీ మంత్రి జూపల్లిని గెలిపించి కాంగ్రెస్ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలు అందుకోవాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క

కష్టం ఉన్నచోట కాంగ్రెస్ ఉంటుంది

ఉప్పునుంతల,అక్టోబరు31 ప్రభాతవార్త : ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉండి ఆదుకుంటుందని అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్టు చైర్మన్ అమ్రాబాద్ జడ్పీటిసి డా. చిక్కుడు అనురాధ అన్నారు. సోమ వారం రాత్రి మండలంలోని తాడూరు గ్రామానికి చెందిన కార్యకర్తలతో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200ల యూనిట్ల విద్యుత్, రూ.5లక్షలకు ఇందిరమ్మ ఇల్లు, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ గృహలక్ష్మి పేరుతో మోసంచే సింది తప్ప ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని అన్నారు. ప్రతి పల్లెకు, ప్రతి గ్రామానికి మూడుపంటలకు సాగునీరు అందిస్తామన్నారు. తాము ఓట్ల మనుషులుకామని కష్టంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని,పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ గ్రామాలలో అభివృద్ధి చేపట్టాలని లక్ష్యంతో మీ ముందుకు వస్తున్నామన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా.చిక్కుడువంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరించాలని ఆమె కోరారు. వివిధ పార్టీల నుంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి ఆధ్వర్యంలో డా.చిక్కుడు అనురాధ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరడంతోవారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సిబిఎం ట్రస్టు చైర్‌పర్సన్ డా. చిక్కుడు అనురాధతో పాటు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి,జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ వేముల నరసింహారావు, తిరుపతయ్య యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, ఎల్లయ్య, తిమ్మారెడ్డి, శివారెడ్డి, అశోక్, సైదులు, శివ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 31 ప్రభాతవార్త: శాసనసభ నియోజకవర్గ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలిన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి శ్రీనివాస్‌బాబు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులతో సమావేశం నిర్వహించి వారి విధులపై శిక్షణ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ సా ్వడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వే యలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీంలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇప్పటికే నియమించినట్లు తెలిపారు. జిల్లా లోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ శాసన సభ నియోజక వర్గాలకు జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కానీ ఖర్చుల వివరాలను సహాయవ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ బృందం, వీఎస్టీ, వీవీటీలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలైన్స్ టీం సభ్యులు రికార్డుంగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందించడం జరుగుతుందని, అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షోడో అబ్జర్వేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల శిక్షణ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి నర్సింగ్‌రావు, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట సహాయ వ్యయ పరిశీలకులు రాజశేఖర్, రవికుమార్, శ్రీరాములు, ఏపీఆర్ఓ తిరుపతయ్య, లక్ష్మణ్, వ్యయ పర్యవేక్షణ సిబ్బంది మధు, శ్యాంబాబు తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

బిజినేపల్లి,అక్టోబరు 31 ప్రభాతవార్త : సాధారణ ఎన్నికల నిర్వహణకు ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నాగర్‌కర్నూల్ ఆర్డీఓ వెంకటరెడ్డి ఆదేశించారు. మండలంలోని గంగారం, లట్టుపల్లి, మహాదేవునిపేట, వడ్డెమాన్, అల్లీపూర్ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆర్డీఓ తనిఖీ చేసి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలలో మరుగుదొడ్లు వికలాంగులు ఓటు వేసేందుకు అవసరమైన ర్యాం పులు, ట్రై సైకిళ్లు, మంచినీటి వసతి వైద్య సౌకర్యం వంటి ఏ ర్పాట్లు ఎన్నికల నిర్వహణకు ఒకరోజు ముందే పూర్తి చేసుకోవా లని స్థానిక అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఆయన వెంట బిజినేపల్లి డిప్యూటి తహసి ల్దార్ రాజ్‌కుమార్, గిర్దావర్ బాలరాజు పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

చిన్నచింతకుంట,అక్టోబరు31 ప్రభాతవార్త: ఎన్నికలకోడ్ అమల్లో కిరావడంతో మండల పరిధిలోని లాల్‌కోటచౌ రస్తాలో అంత రాష్ట్ర రహదారిపై పోలీసులు తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని పోలీ సులు క్షుణ్ణంగా తనిఖీ చేసి వదులుతున్నారు. మంగళవారం స్థానిక ఎస్సై ఆర్.శేఖర్‌తోపాటు పోలీస్‌బృందం తనిఖీలు చేపట్టగా మహబూబ్ నగర్‌కుచెందిన లాల్‌బహదూర్ శాస్త్రికి చెందిన ద్విచక్ర వాహనంలో ఒకలక్ష 17వేల నగదుకు సరైన పత్రాలు చూపకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.